జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక



# కేసీఆర్ తెలంగాణ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు

# మాజీ మంత్రి సి లక్ష్మా రెడ్డి

**హైదరాబాద్ ఆగస్టు 18 జన తెలంగాణ**

సనత్ నగర్ టిమ్స్ ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పదేళ్ల కేసీఆర్ పాలన పై అర్థరహితమైన విమర్శలు చేశారు

ఇపుడే కాంగ్రెస్ పార్టీ పుట్టింది గతం లో ఎన్నడూ రాష్ట్రాన్ని పాలించలేదు అన్నట్టుగా రేవంత్ రెడ్డి మాట్లాడారన్నారు

80 యేండ్లలో 55 యేండ్లకు పైగా కాంగ్రెస్ పాలించి కనీసం మంచి నీళ్లు కూడా సరిగా ఇవ్వలేదనీ ఆరోపించారు

మేము పాలించింది తొమ్మిదనరేళ్ళే అందులో రెండేళ్లు కరోనా సమయమే

ఏడున్నరేళ్లలో కేసీఆర్ తెలంగాణ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు

వాస్తవాలు ప్రజలకు తెలుసు

70 ఏళ్ల చెడును వదిలించేందుకు బీఆర్ఎస్ కు సమయం పట్టింది

బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ఒక ప్రణాళిక ప్రకారం రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారన్నారు

పేదలకు కార్పొరేట్ వైద్యం

కాంగ్రెస్ హయాంలో ఉన్న నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానకు అన్న పరిస్థితి నుంచి నేను వస్తాను సర్కార్ దవాఖానకు అనే స్థితికి బీఆర్ఎస్ తీసుకొచ్చింది

టిమ్స్ ఆలోచన, స్థలాల గుర్తింపు, భూసేకరణ, సమస్యల పరిష్కారం అన్నీ బీఆర్ఎస్ హయాంలోనే పూర్తి చేశాం, కాంగ్రెస్ వచ్చిన తర్వాత పనులు ఆలస్యం అయి ఇంకా పూర్తి కాలేదనీ మండిపడ్డారు

ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఐదు వైద్య కళాశాలలు బీఆర్ఎస్ హయాంలో 34కు పెరిగాయి,

మెడిసిన్ చదవాలన్న పేదల కల నెరవేరింది

మెడికల్ సీట్ల సంఖ్య గణనీయంగా పెరిగింది ఇపుడు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా వైద్య విద్య అందుబాటులోకి వచ్చింది

కేసీఆర్ వైద్య రంగంపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టి ఎన్నో కార్యక్రమాలు అమలు చేశారన్నారు

జిల్లా ఆసుపత్రుల్లో ఐసీయూ లేని పరిస్థితి కాంగ్రెస్ హయాంలో ఉండేది

బీఆర్ఎస్ ప్రభుత్వ చర్యలతో ఏజెన్సీ ప్రాంతాల్లో విషజ్వరాలు మాయమయ్యాయన్నారు



కోవిడ్ కంటే ముందు రాష్ట్రంలో 1400 ఆక్సిజన్ పడకలు ఉంటే బీఆర్ఎస్ హయాంలో 34 వేలకు పెంచాం

బీఆర్ఎస్ అన్నీ సిద్ధం చేసిన, పనులు చేసిన వారిని పూర్తి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండేళ్ల పాటు పట్టిందనీ తెలిపారు

ఏడాదిలోనే సనత్ నగర్ టిమ్స్ పూర్తి కావాల్సి ఉంది కానీ, కేసీఆర్ కు పేరు వస్తుందని ఆలస్యం చేశారన్నారు

డయాలిసిస్ సదుపాయాన్ని ఉచితంగా జిల్లా ఆస్పత్రుల్లో అందుబాటు లోకి తెచ్చాము

ప్రతీ నియోజకవర్గం లో వంద పడకల ఆస్పత్రి ప్రారంభించాం

బస్తీ దవాఖానాలను కేసీఆర్ హయం లోనే ప్రారంభించుకున్నాం

డయాగ్నస్టిక్ సేవలను ప్రభుత్వ ఆద్వర్యంలో ప్రారంభించాం అని అన్నారు

నిమ్స్ ఆస్పత్రిని 2 వేల పడకలకు విస్తరించే ప్రణాళిక కేసీఆర్ పాలనలో మొదలైంది పనులు జరుగుతున్నాయి వాటిని పూర్తి చేయండి

వైద్య రంగానికి బడ్జెట్ లో మూడింతల నిధులు పెరిగింది కేసీఆర్ హయం లోనే

మిషన్ భగీరథ పథకం తో స్వచ్ఛమైన తాగునీరు అందించి విషజ్వరాలను ,అంటు వ్యాధులను నివారించాం అని తెలిపారు

హరిత హారం తో అటవీ విస్తీర్ణం పెంచి ఆక్సిజన్ అందుబాటు ను పెంచాం

ఏజెన్సీ ప్రాంతాల్లో సైతం నాణ్యమైన వైద్య సేవలు బీ ఆర్ ఎస్ పాలనలోనే అందుబాటులోకి వచ్చాయి

ఆరోగ్య శ్రీ సేవలను విస్తరించాం అని పేర్కొన్నారు

ప్రభుత్వ ఆస్పత్రుల్లో అధునాతన వైద్య సామాగ్రి ని సమకూర్చిన ఘనత కేసీఆర్ దే

కేసీఆర్ కిట్ ,న్యూట్రిషన్ కిట్ పథకాలతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల రేటు గణనీయంగా పెంచగలిగాం

కరోనా సమయం లో దేశంలోనే అత్యుత్తమ వైద్య సేవలు అందుబాటు లో ఉంచి ప్రజల ప్రాణాలు కాపాడింది కేసీఆర్ పాలనే

మాతా శిశు మరణాల రేటు ను రికార్డు స్థాయిలో తగ్గించగలిగాం అని తెలిపారు

ప్రగతి భవన్ లో అన్ని గదులున్నాయి ,బంగారు బాత్ రూమ్ లు ఉన్నాయి అని ప్రచారం చేశారు అది వట్టిదేనని అందరికీ తెలిసిపోయింది

ఇపుడు ఫార్మ్ హౌజ్ లు కట్టుకున్నారని దుష్ప్రచారం చేస్తున్నారనీ

కేసీఆర్ ది చిన్న వ్యవసాయ క్షేత్రం మాత్రమే

పదేళ్ల కేసీఆర్ పాలన పై దుష్ప్రచారం ఆపి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తే మంచిదన్నారు

(ఈ ప్రెస్ మీట్ లో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ,గాదరి కిషోర్ కుమార్ ,కార్పొరేషన్ మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్ ,వాల్యానాయక్ ,బీ ఆర్ ఎస్ నేతలు గోసుల శ్రీనివాస్ యాదవ్ ,అభిలాష్ రంగినేని పాల్గొన్నారు )

## హైదరాబాద్‌లో భారీగా కల్తీ నెయ్యి ముఠా గుట్టురట్టు: 36 టన్నుల కల్తీ నెయ్యి, రసాయనాలు స్వాధీనం

**హైదరాబాద్: ఆగస్టు 18 జన తెలంగాణ**

రాజధాని నగరంలో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ నెయ్యి తయారీ, విక్రయ ముఠాలపై హైదరాబాద్ కమిషనర్స్ టాస్క్ ఫోర్స్ (ఎ-ఖీూూ), ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా దాడులు జరిపి మంగళవారం హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఒకేసారి 130 ప్రాంగణాల్లో (39 తయారీ కేంద్రాలు, 91 విక్రయ దుకాణాలు) ఆకస్మిక తనిఖీలు నిర్వహించి భారీ కల్తీ నెయ్యి దందాను బట్టబయలు చేశాయి

ఈ దాడుల్లో దాదాపు 36 టన్నుల కల్తీ నెయ్యి, దానికి ఉపయోగించే ముడి పదార్థాలు, హానికర రసాయనాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు సంఘటనా స్థలంలో ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్లు శాంపిళ్లను సేకరించి ల్యాబ్‌కు పంపగా, స్వాధీనం చేసుకున్న సరుకును తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఫుడ్ సేఫ్టీ అథారిటీకి అప్పగించారు

స్వాధీనం చేసుకున్న వివరాలు:

కల్తీ నెయ్యి: సుమారు 255 టన్నులు

క్రీమ్ (ముడి సరుకు): సుమారు 87 టన్నులు

పామ్ ఆయిల్: 1,200 లీటర్లు

వనస్పతి (డాల్డా): 600 లీటర్లు

కృత్రిమ నెయ్యి సువాసన ద్రవాలు (ఖీశ్రీఖజశీబతీం): 3 రకాలకు చెందిన 6 బాటిళ్లు

స్టార్చ్ (పిండి పదార్థం): 30 కేజీలు

మొత్తం: 36 టన్నులు

తయారీ విధానం (మోడస్ అపరండీ): విచారణలో నిందితులు అత్యంత ప్రమాదకరమైన పద్ధతుల్లో కల్తీ నెయ్యిని తయారు చేస్తున్నట్లు తేలింది:

1పాలేతర పదార్థాలతో కల్తీ: పాల ఘనపదార్థాలకు పామ్ ఆయిల్, వనస్పతి (డాల్డా), కృత్రిమ సువాసన రసాయనాలను కలిపి అసలు నెయ్యిలా భ్రమింపజేస్తున్నారు

2అసలు పాలు లేకుండానే: స్కిమ్డ్ మిల్క్ పౌడర్ (0% ఫ్యాట్), పామ్ ఆయిల్, వనస్పతి, స్టార్చ్ రసాయన



సువాసనలు కలిపి బొత్తిగా పాలు, వెన్న లేకుండానే నెయ్యిని సృష్టిస్తున్నారు

లేబులింగ్ నిబంధనల ఉల్లంఘన: కల్తీ నెయ్యిని ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేసి "100% ప్యూర్ నెయ్యి", "ప్రీమియమ్ నెయ్యి", "ఫార్మ్ ఫ్రెష్ నెయ్యి", "నేచురల్ నెయ్యి" అనే పేర్లతో మార్కెట్లోకి వదులుతున్నారు వీటిపై ఎలాంటి ఖీూూా× లైసెన్స్ నంబర్, బ్యాచ్ నంబర్, తయారీ/ఎక్స్‌పైరీ తేదీలు ఉండటం లేదు

ఎక్కడెక్కడ విక్రయిస్తున్నారంటే ఈ నెయ్యిలో 10% నుండి 40% వరకు కల్తీ చేసి, దాని నాణ్యతను బట్టి వేర్వేరు రకాలుగా విక్రయిస్తున్నారు:

పూజా/దీపం నెయ్యిగా

రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, స్వీట్ షాపులకు

ఆయుర్వేద మందుల దుకాణాలకు (దవాసాజ్)

డెయిరీ షాపులు, స్టార్ హోటళ్లు, కేటరర్లకు

కల్తీకి వాడే మిల్క్ క్రీమ్‌ను మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి తెప్పిస్తున్నారు నాసిరకం పదార్థాలతో అతి తక్కువ ఖర్చుతో తయారు చేసి, మార్కెట్‌లో అసలు నెయ్యి ధరలకు విక్రయిస్తూ భారీగా అక్రమ అర్జనకు పాల్పడుతున్నారు తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాలకు కూడా దీనిని సరఫరా చేస్తున్నారు

తీవ్రమైన ఆరోగ్య ముప్పులు: పామ్ ఆయిల్, పామ్ కర్నెల్ ఆయిల్‌కు బీటా-కెరోటిన్, ఎసిటిక్ యాసిడ్ ఈస్టర్, లాక్టిక్ యాసిడ్, మోనోగ్లిజరైడ్స్ వంటి రసాయనాలను కలిపి ల్యాబ్ పరీక్షల్లో దొరక్కుండా జాగ్రత్తపడుతున్నారు వీటిని తినడం వల్ల:

ట్రాన్స్-ఫ్యాట్ పెరిగి, బాడ్ కొలెస్ట్రాల్ (ూఆూ) ఎక్కువవుతుంది

గుండె జబ్బులు, స్ట్రోక్ (పక్షవాతం), గుండె సంబంధిత సమస్యలు వస్తాయి

జీర్ణక్రియ సమస్యలు, కాలేయం (లివర్), మూత్రపిండాల (కిడ్నీ) పై తీవ్ర ప్రభావం పడుతుంది

చర్మ అలర్జీలు, దీర్ఘకాలిక జీవక్రియ సమస్యలు వస్తాయి

పోలీసుల హెచ్చరిక - ప్రజలకు విజ్ఞప్తి: కల్తీ ఆహారంపై పోరాటంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని హైదరాబాద్ నగర సీపీ విసి సజ్జనార్, ఐపిఎస్ తెలిపారు

నాణ్యమైన, గుర్తింపు పొందిన సీల్డ్ ప్యాకెట్లను మాత్రమే కొనుగోలు చేయాలి ప్యాకెట్‌పై ఖీూూా× లైసెన్స్ వివరాలు ఉన్నాయో లేదో గమనించాలి

తక్కువ ధరకు లభించే బ్రాండ్ లేని, విడి నెయ్యి/పాల ఉత్పత్తులను కొనకూడదు

మీ ప్రాంతంలో ఎక్కడైనా కల్తీ నెయ్యి లేదా అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలు తయారు చేస్తుంటే ఎమర్జెన్సీ నంబర్ 112 లేదా ఎ-ఖీూూ హెల్ప్‌లైన్ నంబర్ 8712661212 కు సమాచారం అందించాలి సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడతాయి

ఈ ప్రత్యేక దాడులను టాస్క్ ఫోర్స్ డీసీపీ శ్రీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ఐపిఎస్ నాయకత్వంలో ఎ-ఖీూూ ఇన్‌స్పెక్టర్లు ఎన్ రంజిత్ కుమార్ గౌడ్, ఎమ్ అంజయ్య, సబ్‌ఇన్‌స్పెక్టర్లు రమ్య, అభిలాష్, శంకర్, కృష్ణ, అఖిల్ మరియు సిబ్బంది విజయవంతంగా నిర్వహించారు అని తెలిపారు

## హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-XX ప్రాజెక్ట్ ఎన్ఓసీల జారీ ప్రక్రియ వేగవంతం

**భాగస్వామ్య ప్రభుత్వ శాఖలతో సమావేశమయిన ఎంఏయుడీ స్పెషల్ సీఎస్, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ**

**హైదరాబాద్ ఆగస్టు 18 జన తెలంగాణ**

హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-×× ప్రాజెక్టుకు సకాలంలో అనుమతులు పొందే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు నిరభ్యంతర పత్రాల (ఎన్ఓసీల) జారీని వేగవంతం చేయాలని మెట్రోపాలిటన్ ఏరియా, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ కోరారు , కేంద్ర ప్రభుత్వం నుండి అవసరమైన అనుమతులు పొందడానికి మరియు ప్రాజెక్టు ఆలస్యం లేకుండా ముందుకు సాగేలా చూడటానికి ఈ అనుమతులు చాలా కీలకమని ఆయన స్పష్టం చేశారు ఫేజ్-×× లో ప్రతిపాదిత ఏడు కారిడార్ల పరిధిలో ఇప్పటికే ఉన్న, కొనసాగుతున్న లేదా ప్రతిపాదిత ప్రాజెక్టులు కలిగిన మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలతో సోమవారం నాడు సచివాలయంలో ఒక సమన్వయ సమావేశం జరిగింది కేంద్ర పరిశ్రమల ప్రోత్సాహం మరియు అంతర్గత వాణిజ్య శాఖ (డీపీఐఐటీ)కి చెందిన నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ నుండి ప్రాజెక్టుకు అనుమతి పొందే ప్రక్రియలో భాగంగా ఈ సమావేశం నిర్వహించారు ఈ




సమావేశానికి జయేష్ రంజన్ అధ్యక్షత వహించగా, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ మరియు హెచ్ఎండిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ హాజరయ్యారు హైదరాబాద్‌లో మెట్రో విస్తరణ ఆవశ్యకతను సర్ఫరాజ్ అహ్మద్ పునరుద్ఘాటించారు ప్రతిపాదిత ఫేజ్-×× కారిడార్ల కోసం వీలైనంత త్వరగా ఎన్ఓసీలు జారీ చేయాలని సంబంధిత అన్ని శాఖలను అభ్యర్థించారు ఈ సమావేశంలో హెచ్ఎంఆర్ఎల్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శివేంద్ర ప్రతాప్, జీహెచ్ఎంసీ, సీఎంసీ కమిషనర్లతో పాటు, దక్షిణ మధ్య రైల్వే, రక్షణ, రవాణా, ఎన్‌హెచ్ఏఐ, పౌర విమానయానం, జీహెచ్ఏఐఎల్, డీఓటీ, టీజీఎస్‌పీడీసీఎల్, టీజీఐఐసీ, హెచ్ఎండిఏ, హుడ్కో, నీటిపారుదల, ఆర్‌డబి, జీఏఐఎల్, ఐఓసీఎల్, హెచ్‌పిసీఎల్ రిలయన్స్ సీనియర్ అధికారులు హాజరయ్యారు

1229 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ప్రతిపాదిత ఏడు కారిడార్ల అలైన్‌మెంట్ వివరాలతో పాటు, వాటి ప్రభావ పరిధిలోని ఇతర శాఖల ప్రస్తుత మరియు రాబోయే ప్రాజెక్టుల సమాచారాన్ని కూడా ఈ సందర్భంగా మెట్రో అధికారులు వివరించారు చీనాూ×, వీశీ=ు౯, రక్షణ శాఖ అధికారులు, +ఎవీజ, జవీజ, వీవీజ మరియు =డదీ లతో భూసేకరణ, రైల్వే క్రాసింగ్‌లు, నాగోల్ వద్ద మూసీ నదితో సహా జలాశయాలను దాటడం, గ్యాస్ పైప్‌లైన్‌లు విమానాశ్రయ సరిహద్దులోపల నిర్మాణం వంటి వాటికి సంబంధించిన అనుమతులపై చర్చ జరిగింది ప్రాజెక్టు సజావుగా సాగేందుకు వీలుగా ఈ అంశాలకు సంబంధించి నిరభ్యంతర పాత్రలను (చీూజలు) జారీ చేయాలని మెట్రో రైల్ ఆయా శాఖలను కోరింది

## అలవాటుపడిన గుడుంబా/మద్యం వ్యాపారి నెటుల శోభారాణిపై పిడి యాక్ట్ నమోదు: ఛత్రినాక ఇన్స్పెక్టర్ ఎస్ కోటేశ్వర్ రావు వెల్లడి

**హైదరాబాద్: ఆగస్టు 18 జన తెలంగాణ**




హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వరుసగా అక్రమ మద్యం/గుడుంబా విక్రయాలకు పాల్పడుతున్న అలవాటుపడిన నేరస్థురాలు నెటుల శోభారాణి అలియాస్ లలితపై పిడి యాక్ట్ (ప్రివెంటివ్ డిటెన్షన్) కింద చర్యలు తీసుకున్నట్లు ఛత్రినాక పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ (౹ూు) శ్రీ ఎస్ కోటేశ్వర్ రావు తెలిపారు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి

పోలీసుల వివరాల ప్రకారం హైదరాబాద్, ఉప్పుగూడ, లలితాబాగ్ ప్రాంతానికి చెందిన నెటుల శోభారాణి ఏ లలిత (50), భర్త సుశీల్ కుమార్, సుదీర్ఘకాలంగా అక్రమ మద్యం దందాకు పాల్పడుతోంది ఈమెపై హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో మొత్తం 33 కేసులు నమోదయ్యాయి గతంలో పలు కేసులు పెట్టి, ముందస్తు నిరోధక చర్యలు చేపట్టినప్పటికీ ఆమె తన వైఖరిని మార్చుకోకుండా అక్రమ వ్యాపారాన్ని కొనసాగించింది ఇటీవల అతి తక్కువ కాలంలోనే మళ్లీ 7 కేసుల్లో నిందితురాలిగా తేలడం ఆమె నేర స్వభావానికి నిదర్శనమని ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు

బైండ్ ఓవర్ నిబంధనల ఉల్లంఘన: సత్ప్రవర్తన కోసం స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, హైదరాబాద్ ముందు ఈమెను రెండుసార్లు (17102023 మరియు 23052025 తేదీలలో) బైండ్ ఓవర్ చేయడం జరిగింది అయినప్పటికీ బైండ్ ఓవర్ గడువు ముగియక ముందే మళ్లీ నేరాలకు పాల్పడి నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించింది దీంతో ఆమె సమర్పించిన రూ 15,000 మరియు రూ 20,000 పూచీకత్తు సొమ్మును ప్రభుత్వం జప్తు (ఖీశీతీటవఱ్‌వు) చేసింది

పదే పదే చట్టాన్ని ఉల్లంఘిస్తూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్నందున, కమిషనర్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్ గారు జారీ చేసిన పిడి యాక్ట్ ఉత్తర్వుల మేరకు 18082026న ఛత్రినాక పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు తగిన పత్రాలను అందజేసి, చంచల్‌గూడ మహిళా సెంట్రల్ జైలుకు తరలించారు అక్రమ మద్యం వ్యాపారానికి పాల్పడేవారు ఎన్నిసార్లు కేసులు నమోదైనా వైఖరి మార్చుకోకపోతే వారిపై ఇలాంటి కఠినమైన పిడి యాక్ట్ చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు

## ప్రగతి నగర్ ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణ,

**నిజాంపేట్ సర్కిల్--58, --సీఎంసీ**

**హైదరాబాద్ ఆగస్టు 18 జన తెలంగాణ**

ప్రగతి నగర్ ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణ, వర్షాకాల ముందస్తు చర్యలు ప్రజలకు సంబంధించిన మౌలిక వసతుల సమస్యల పరిష్కారంపై అధికారులు ఈరోజు క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పరిశీలించారు

ఈ సందర్భంగా పంచవటి పార్క్, చందు లేఅవుట్‌లో కొనసాగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు పంచవటి పార్క్‌లో జరుగుతున్న కలుపు మొక్కల తొలగింపు, శుభ్రపరిచే పనులను కూడా పరిశీలించి పార్క్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు

చందు లేఅవుట్‌లో డ్రైనేజీ సమస్యలు, గుంతలు మరియు వర్షపు నీరు నిలిచే ప్రాంతాలను పరిశీలించారు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు

వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా పంచవటి పార్క్ మరియు చందు లేఅవుట్‌లో యాంటీ-లార్వల్ స్ప్రేయింగ్ కార్యక్రమాలను పరిశీలించారు దోమల వృద్ధికి అవకాశం ఉన్న ప్రాంతాల్లో నిరంతరం యాంటీ-లార్వల్ చర్యలు చేపట్టాలని సూచించారు

అలాగే చందు లేఅవుట్‌లో వీధి కుక్కల నియంత్రణకు చేపట్టిన డాగ్ క్యాచింగ్ డ్రైవ్‌ను పరిశీలించారు

ప్రాంతంలో పారిశుధ్యం, ప్రజా ఆరోగ్యం, డ్రైనేజీ నిర్వహణ మరియు వర్షపు నీటి నిల్వ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేలా చర్యలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు

## పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం తొలగింపు పాశవిక చర్య: కేటీఆర్

**రేవంత్ మెప్పు కోసం పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించొద్దు**

**అధికారం ఎవరికీ శాశ్వతం కాదు**

**బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే సహించేది లేదు**

**హైదరాబాద్ ఆగస్టు 18జన తెలంగాణ**

తెలంగాణ ఉద్యమకారుడు, దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని రాత్రికి రాత్రే తొలగించడం ద్వారా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మరోసారి తన పాశవికత్వాన్ని నిరూపించుకుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు నర్సంపేట గడ్డపై పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం నిలబడితేనే కాంగ్రెస్ ప్రభుత్వానికి ముచ్చెమటలు పడుతున్నాయని, అందుకే పోలీసులను ఉసిగొలిపి అర్ధరాత్రి విగ్రహాన్ని తొలగించారని ఆయన మండిపడ్డారు రేవంత్‌రెడ్డి మెప్పు కోసం పోలీసులు దొంగల్లా రాత్రికి రాత్రే వ్యవహరించాల్సిన దుస్థితి ఎందుకు వచ్చిందని కేటీఆర్ ప్రశ్నించారు కాంగ్రెస్ నాయకులు చెప్పినట్టల్లా పోలీసులు నడుచుకోవద్దని, చట్టాన్ని, ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని ఆయన హితవు పలికారు అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని పోలీసులు, కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని హెచ్చరించారు

పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం తొలగింపును నిరసిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను తెల్లవారేసరికి అరెస్టులు చేయడం, గృహనిర్బంధాలు విధించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్ర పాలన నాటి కర్కశత్వాన్ని మరోసారి ప్రదర్శిస్తోందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజల హక్కులను, ప్రజాస్వామ్య నిరసనలను అణచివేయడం సరైన పద్ధతి కాదని ఆయన స్పష్టం చేశారు పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం తొలగింపు చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ వ్యవహారంపై ప్రభుత్వం తక్షణమే వెనక్కి తగ్గాలని డిమాండ్ చేశారు

శాసనమండలిలో విపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు నాగుర్ల వెంకన్న, మర్రి యాదవరెడ్డితో పాటు నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి, గృహనిర్బంధంలో ఉంచడాన్ని కేటీఆర్ తప్పుబట్టారు

అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలందరినీ ఎలాంటి షరతులు లేకుండా బేషరతుగా వెంటనే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు పార్టీ శ్రేణులపై అక్రమ కేసులు నమోదు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు

ఇప్పటికే పుట్టెడు దుఃఖంలో ఉన్న పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులను విగ్రహ తొలగింపు వంటి తుగ్లక్ చేష్టలతో వారి మనోధైర్యాన్ని దెబ్బతీయకూడదని సూచించారు అలాగే, ముమ్మాటికి రాష్ట్రంలో ఏర్పడేది బీఆర్ ఎస్ ప్రభుత్వమేనని, అప్పుడు నర్సంపేట మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్‌రెడ్డి పేరు పెట్టుకోవటమే కాకుండా ఆయన వీరోచిత పోరాటానికి శాశ్వత కీర్తిని తెస్తామని కేటీఆర్ పునరుద్ఘాటించారు

